మాజీ సీఎం కేసీఆర్‌ను కలిసిన రేగట్టె

కేసీఆర్‌కు చెర్వుగట్టు రామలింగేశ్వర స్వామివారి చిత్రపటాన్ని అందజేస్తున్న రేగట్టె మల్లి కార్జున్‌రెడ్డి దంపతులు, మాజీ ఎంపీపీ నరేందర్‌రెడ్డి

నార్కట్‌పల్లి, డిసెంబర్ 10 : మాజీ ముఖ్య మంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావును ఎర్ర వెల్లిలోని ఆయన నివాసంలో నల్లగొండ జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ రేగట్టె మల్లి కార్జున్ రెడ్డి ఆయన సతీమణి రేగట్టె శోభ, నార్కట్‌పల్లి మాజీ ఎంపీపీ సూదిరెడ్డి నరేం దర్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. కేసీ ఆర్‌కు వారు చెర్వుగట్టు పార్వతీ జడల రామ లింగేశ్వరస్వామి చిత్రపటాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కేసీఆర్ నియోకవర్గంలో పార్టీ బలోపేతానికి, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై వారికి పలు సూచనలు చేశారు. కేసీఆర్‌ను కలిసిన వారిలో చెర్వుగట్టు మాజీ సర్పంచ్ మల్గ బాలకృష్ణ, నార్కట్‌పల్లి మాజీ ఎంపీటీసీ పుల్లెంల ముత్తయ్య ఉన్నారు.

ఇష్టంగా చదివి ఉన్నత లక్ష్యాలను సాధించుకోవాలి

- నకిరేకల్ సీనియర్ సివిల్ జడ్జి మంజుల

విద్యార్థులకు అవగాహన మంజుల

నకిరేకల్, డిసెంబర్ 10 : విద్యార్థులు ఇష్టంగా చదవి తాము ఏర్పర్చుకున్న లక్ష్యా లను సాధించాలని నకిరేకల్ సీనియర్ సివిల్ జడ్జి మంజుల సూర్యపర్ సూచించారు. జాతీయ మానవ హక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకుని మండల న్యాయ సేవా కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక జూనియర్ కళాశాలలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. జూనియర్ సివిల్ జడ్జి షేక్ ఆరిఫ్ మాట్లాడుతూ చట్టం ముందు అందరూ సమానమేనని, ఎవరైనా, ఎక్క డైనా అణచివేతకు గురైతే మానవ హక్కుల కమిషన్ దృష్టికి తీసుకురావాలని సూచిం చారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పూజర్ల శంభయ్య, న్యాయవాదులు అక్కెన పల్లి వీరస్వామి, డి. సోమయ్య, వి. వెంకన్న, కొండ యాదగిరి, కళాశాల ప్రిన్సిపాల్ మల్లా రెడ్డి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ యాద గిరి, తదితరులు పాల్గొన్నారు.

జూనియర్ కళాశాల కోసం స్థలం పరిశీలన

తిప్పర్తిలో ప్రభుత్వ జూనియర్ కళాశాల కోసం స్థలాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ ఇలా త్రిపాఠి

తిప్పర్తి, డిసెంబర్10 : రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల మండలానికి జూనియర్ కళా శాల మంజూరు చేయగా కళాశాల భవన నిర్మాణ స్థల సేకరణకు కలెక్టర్ ఇలా త్రిపాఠి మంగళవారం మండల కేంద్రంలో పర్యటించారు. పలు ప్రభుత్వ స్థలాలను పరిశీలించారు. మోడల్ స్కూల్ పక్కన ఉన్న 515, 516 సర్వే నంబర్‌లో గల 3ఎకరాల స్థలాన్ని పరిశీలించారు. అనంతరం 827సర్వే నంబర్‌లో గల డబుల్ బెడ్రూం ఇండ్ల పక్కన ఉన్న ప్రభుత్వ భూమిని, ఆ తర్వాత రైల్వే స్టేషన్ సమీపంలో ఉన్న 555, 556, 560 సర్వే నంబర్లలో ఉన్న స్థలాలను చూశారు. జూనియర్ కళాశాల నిర్మాణానికి స్థలాన్ని ఎంపిక చేయాల్సి ఉందని, పూర్తి వివరాలను సమర్పించాలని తాసీల్దార్ పుష్పను కలెక్టర్ ఆదేశించారు. ఆమె వెంట మండల ప్రత్యేక అధికారి చాయాదేవి, ఎంపీ డీఓ వెంకటేశ్వర్‌రెడ్డి, పలువురు అధికారులు ఉన్నారు.

కోర్టు భవనాన్ని పరిశీలించిన అదనపు కలెక్టర్

నిడమనూరు కోర్టు స్థలం నక్షాను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ శ్రీనివాస్

నిడమనూరు, డిసెంబర్ 10 : మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న జూని యర్ సివిల్ జడ్జి కోర్టు పక్కా భవనాన్ని అద నపు జిల్లా కలెక్టర్ శ్రీనివాస్ మంగళవారం పరిశీలించారు. కోర్టుకు కేటాయించిన ఎన్ఎ స్పీ స్థలంలో అక్రమ నిర్మాణాలను పరిశీ లించి వివరాలను తాసీల్దార్ జంగాల కృష్ణ య్యను అడిగి తెలుసుకున్నారు. కోర్టు భవనం కోసం కేటాయించిన స్థలంలో అక్రమ కట్టడాలను తక్షణం తొలగించాలని అధికారులను ఆదేశించారు. నక్షాను పరిశీ లించి కోర్టు నిర్వహణకు అడ్డంకులు లేకుండా అక్రమ నిర్మాణాల తొలగింపునకు నీటిపారుదల శాఖ తగు ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. ఆయన వెంట నీటి పారుదల శాఖ డీఈ, ఎస్.శ్రీనివాస్, ఏఈ ప్రవీణ్‌రాజు, ఏజీపీ ఉన్నం చిన్నవీరయ్య, ఎస్ఐ. గోపాల్‌రావు, గిర్దావర్ దాడి రాజి రెడ్డి, న్యాయవాది బొల్లం శ్రీనివాస్ యాదవ్ తదితరులున్నారు.

భగవద్గీత శ్లోకాల కంఠస్థ పోటీల విజేతల్లో మండల విద్యార్థులు

విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేస్తున్న తిరుమల తిరుపతి దేవస్థానం వారు

నార్కట్‌పల్లి, డిసెంబర్ 10 : తిరు మల తిరుపతి దేవస్థానం తిరుపతి జిల్లా స్థాయిలో నల్లగొండలో నిర్వ హించిన భగవద్గీత శ్లోకాల కంఠస్థ పోటీల్లో నార్కట్‌పల్లి మండలంలోని నెమ్మాని స్ఫూర్తి విద్యాలయ విద్యా ర్థులు సీనియర్, జూనియర్ విభా గాల్లో ప్రథమ, ద్వితీయ బహుమ తులు గెలుపొందారు. సీనియర్ విభాగంలో కుక్కల శర్వాణి ప్రథమ, చెరుకు వైష్ణవి ద్వితీయ, జూనియర్ విభా గంలో బసిరెడ్డి లక్ష్మి శృతిక ప్రథమ, బుర్రి వైభవ్ ద్వితీయ బహుమతులు సాధించారు. ఈ కార్యక్రమంలో తిరుమల తిరుపతి దేవ స్థాన ఇన్‌చార్జి సేవాలాల్ నాయక్, స్ఫూర్తి విద్యాలయ ప్రిన్సిపాల్ వంగాల శ్రీనివాస్ రెడ్డి, న్యాయ నిర్ణేతలు, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

తిరుమలగిరి మండలానికి నూతన పీహెచ్‌సీ మంజూరు

తిరుమలగిరి(సాగర్), డిసెంబర్ 10 : మండలంగా ఏర్పాటై 8 సంవత్సరాల తరు వాత ప్రభుత్వం తిరుమలగిరి సాగర్‌కు నూతన పీహెచ్‌సీని మంజూరు చేస్తూ ఉత్త ర్వులు జారీ చేసింది. మండలంలో పీహెచ్‌సీ లేక ప్రజలు అవస్థలు పడుతూ ఇతర మండ లాలకు వెళ్లి వైద్య సేవలు చేయించుకుంటు న్నారు. ఇన్నాళ్లకు పీహెచ్‌సీ మంజూరు కావడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS
WANTED
★ త్రినేత్ర హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను, చంటిపిల్లలను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం కలదు. జీతం: 18K. 8520980099 / 8520874499.
NT-338976-All
గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
5% GST అదనం
పూర్తి వివరాలకు:
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం,
గ్రా॥ చర్లపల్లి, మం॥ నల్లగొండ.
నల్లగొండ: 9182777626 | నల్లగొండ: 9182777635 | దేవరకొండ: 9182777635
హాలియా: 9182777059 | సూర్యాపేట: 9182777630 | భువనగిరి: 9182777638
మిర్యాలగూడ: 9182777059 | కోదాడ: 9182777630 | చౌటుప్పల్: 9182777638

ప్రజల మనోభావాలను దెబ్బ తీస్తున్న ప్రభుత్వం

- తెలంగాణ విగ్రహాన్ని మార్చి మూర్ఖత్వంగా వ్యవహరిస్తున్నది
- మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి

మునుగోడు, డిసెంబర్10 : కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ తల్లి విగ్రహాన్ని మార్చి రాష్ట్ర సంస్కృతి, సంప్రదాయాలను అవమా నిస్తున్నదని మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన తెలంగాణ తల్లి విగ్రహానికి నిరసనగా మంగళవారం మును గోడు మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద ఉన్న తెలంగాణ తల్లి విగ్రహానికి ఆయన బీఆ ర్ఎస్ నాయకులతో కలిసి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలం గాణ తల్లి కాకుండా కాంగ్రెస్ పార్టీ తల్లిగా విగ్రహం తయారు చేయించారని విమర్శిం చారు. ఒక పక్క ఆశ వర్కర్లను పోలీసులతో అరెస్టులు చేస్తూ లాఠీ చార్జీలు చేస్తూ, తెలం గాణ తల్లి విగ్రహంలోని బతుకమ్మను తొల గించి యూవత్ తెలంగాణ మహిళల మనోభా వాలను రేవంత్ సర్కారు దెబ్బతీసిందని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక మునుగోడు నియోజకవర్గంలో ఒక్క ఇంటిగ్రే టేడ్ స్కూల్ మంజూరు తప్ప అంతకు మించి ఏమి జరుగలేదని చెప్పారు. తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో చేసిన శంకుస్థాపన పను లకు ప్రస్తుత ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి మళ్లీ శంకుస్థాపనలు చేయడం విడ్డూరంగా ఉంద న్నారు. మంత్రి పదవి వస్తదని ఆయన కలలు కంటున్నారని, అది వస్తదో రాదో ఆయనకే తెలువాలన్నారు. నాయకులు పగిళ్ల సతీశ్, ఈద శరత్‌బాబు, ఏరుకొండ శ్రీను, మార గోని అంజయ్యగౌడ్, మేకల శ్రీనివాస్‌రెడ్డి, పూల వెంకన్న, పోలగోని సైదులు గౌడ్, మందుల సత్యం, మదనబోయన పరమేశ, బంగారు రవి, యడవల్లి సురేశ్, ఐతగోని విజ య్‌గౌడ్, ఐతరాజు శ్రీశైలం పాల్గొన్నారు.

తెలంగాణ ఉద్యమ ద్రోహి రేవంత్‌రెడ్డి : డీసీఎంఎస్ వైస్ చైర్మన్ నారాయణరెడ్డి

మిర్యాలగూడ : తెలంగాణ ఉద్యమ ద్రోహి రేవంత్‌రెడ్డి అని డీసీఎంఎస్ వైస్ చైర్మన్ దుర్గం పూడి నారాయణరెడ్డి అన్నారు. మిర్యాలగూడ పట్టణంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం తెలంగాణ తల్లి ఫ్లెక్సీకి క్షీరాభి షేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోసపూరిత హామీలతో అధికా రంలోకి వచ్చాక కూడా రేవంత్‌రెడ్డి తన ప్రవ ర్తన మారడం లేదన్నారు. నాయకులు యడ వెల్లి శ్రీనివాస్‌రెడ్డి, కుందూరు వీరకోటిరెడ్డి, ఆంగోతు లలితాహాతీరాంనాయక్, కుందూరు వీరకోటిరెడ్డి, ధనావత్ బాలాజీనాయక్, ఎండీ ఇలియాస్‌ఖాన్, చౌగాని భిక్షంగౌడ్, వెంకన్న, అంజన్‌రాజు, శ్రీనివాస్‌యాదవ్, గుడిసె దుర్గాప్రసాద్, పెండ్యాల పద్మ, కోదాటి రమా, ఉమా, ధనమ్మ, దయాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

మిర్యాలగూడలో తెలంగాణ తల్లి ఫ్లెక్సీకి క్షీరాభిషేకం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

గట్టుప్పల్‌లో తెలంగాణ తల్లి విగ్రహానికి క్షీరాభిషేకం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

గట్టుప్పల్‌లో..

గట్టుప్పల్ : బీఆర్ఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం నాటి తెలంగాణ తల్లి విగ్రహానికి క్షీరాభిషేకం చేశారు. ఆరు గ్యారెంటీల అమలును పక్కన పెట్టి మార్పు చేర్పులతో రేవంత్ రెడ్డి సర్కారు కాలం గడు పుతున్నదని నాయకులు మండిపడ్డారు. మాజీ ఎంపీపీ అవ్వారి గీతా శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ గొరిగె సత్తయ్య, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు బండారు చంద్రయ్య, నాయ కులు పున్న కిశోర్, పురుషోత్తం, అంజయ్య పాల్గొన్నారు.

తెలంగాణ తల్లి విగ్రహ మార్పుపై నిరసన

శాలిగౌరారం : తెలంగాణ తల్లి విగ్రహాన్ని మార్చి కాంగ్రెస్ తల్లి విగ్రహం పెట్టడాన్ని నిర సిస్తూ మంగళవారం మండలంలోని చిత్తలూర్ గ్రామంలోని తెలంగాణ తల్లి విగ్రహానికి మండల బీఆర్ఎస్ పార్టీ అధ్వర్యంలో క్షీరాభి షేకం చేశారు. బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు అయితగోని వెంకన్నగౌడ్, మామిడి సర్వయ్య, గుజిలాల్ శేఖర్‌బాబు, నథానియోల్, దాసరి వెంకన్న, అంబాల కృష్ణమూర్తిగౌడ్, దుబ్బ వెంకన్న, సకినాల నర్సయ్య, మామిడి రమేశ్, అబ్రహం, చివుట సైదులు, శంకరాచారి, నూక జానయ్య, అశోక్‌రెడ్డి, యామగాని వెంకన్న, రమేశ్, విజయ్ ఉన్నారు.

చండూరు : మన మట్టి తల్లి ఆత్మగౌరవాన్ని కాపాడుకోవాలి మున్సిపల్ చైర్‌పర్సన్ తోకల చంద్రకళావెంకన్న అన్నారు. మున్సిపాలిటీలో ఉన్న తెలంగాణ తల్లి విగ్రహానికి మంగళవారం పూలమాలలు వేసి క్షీరాభిషేకం చేశారు. కౌన్సి లర్ అన్నెపర్తి శేఖర్, బీఆర్ఎస్ మండలాధ్య క్షుడు బొమ్మరబోయిన వెంకన్న, మండల ఉపాధ్యక్షుడు కురుపాటి సుదర్శన్, అధికార ప్రతినిధి బొడ్డు సతీశ్‌గౌడ్, నాయకులు శిరం శెట్టి శ్రీధర్‌బాబు, పెద్దగోని వెంకన్నగౌడ్, గొపిడి వెంకట్‌రెడ్డి, తెలుకుంట్ల జానయ్య, చంద్రశేఖర్, గండూరి నగేశ్, రామన్న, భూత రాజు వెంకన్న, పెండ్యాల గీత పాల్గొన్నారు.

మర్రిగూడలో

మర్రిగూడ : మండల కేంద్రంలోని బస్టాండ్ సెంటర్‌లో బీఆర్ఎస్ నాయకులు మంగళవారం తెలంగాణ తల్లి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. జై తెలంగాణ నినాదాలు చేశారు. బీఆర్ఎస్ సీనియర్ నాయకులు బచ్చు రామకృష్ణ, రామిడి వెంకటరమణారెడ్డి, చెర్కు లింగం గౌడ్, ఊరిపక్క నగేశ్, సింగిల్ విండో చైర్మన్ పందుల యాదయ్య, పార్టీ మండలాధ్యక్షుడు తోటకూరి శంకర్ యాదవ్, గ్రామశాఖ అధ్యక్షుడు రాపోలు యాదగిరి, నాయకులు మారగోని రామన్న, ఎడ్ల శ్రీరా ములు, పల్లె యాదగిరి, వనమాల మహేశ్, గ్యార నగేశ్, ఏర్పుల అంజయ్య, లపంగి భిక్షం, కోన్‌రెడ్డి ప్రకాశ్ పాల్గొన్నారు.

తెలంగాణ తల్లి విగ్రహం మార్పు తెలంగాణ అస్తిత్వంపై దాడే

- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలంగాణ ద్రోహి
- సాగర్ మాజీ ఎమ్మెల్యే నోముల భగత్

హాలియాలో తెలంగాణ తల్లి విగ్రహ వద్ద నినాదాలు చేస్తున్న మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్, పార్టీ నాయకులు

హాలియా, డిసెంబర్ 10 : తెలంగాణ రాష్ట్ర సాధకుడిగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ ప్రజల హృదయాల్లో నిలబడితే, తెలంగాణ ద్రోహిగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మిగిలిపోవడం ఖాయ మని నాగార్జున సాగర్ మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్ అన్నారు. తెలంగాణ తల్లికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ చేసిన అపచారా నికి నిరసనగా హాలియాలో తెలంగాణ తల్లికి క్షీరాభిషేకం చేశారు. అంతకు ముందు బీఆ ర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా భగత్ మాట్లాడుతూ తెలంగాణ తల్లి చేతిలో బతకమ్మను మాయం చేయడం అంటే తెలంగాణ అస్థిత్వాన్ని మాయం చేయడమే నని అన్నారు. తమ బతుకులను మార్చాలని ప్రజానీకం కాంగ్రెస్ పార్టీకి ఓటేసి గెలిపిస్తే, తెలంగాణ తల్లిని మార్చారని విమర్శిం చారు. మాజీ ట్రైకార్ చైర్మన్ ఇస్లావత్ రాంచందర్‌నాయక్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్లు జవ్వాజి వెంకటేశ్వర్లు, కామర్ల జానయ్య, మాజీ ఎంపీపీ అను ముల ఏడుకొండల్, బీఆర్ఎస్ మండలాధ్యక్షులు కురాకుల వెంకటేశ్వర్లు, రవినాయక్, పిడిగం నాగయ్య, తాటి సత్య పాల్, తిరుపతిరావు, పట్టణాధ్య క్షుడు వడ్డె సతీశ్‌రెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ నల్లగొండ సుధాకర్, మీసాల ఆంజ నేయులు, సైదాచారి, వెంకటయ్య, శ్రీని వాస్, రాంబాబు, సైదులు పాల్గొన్నారు.

శాలిగౌరారం : చిత్తలూర్‌లో తెలంగాణ తల్లి విగ్రహానికి క్షీరాభిషేకం చేస్తున్న బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు వెంకన్నగౌడ్, పార్టీ శ్రేణులు

చండూరులో తెలంగాణ తల్లి విగ్రహానికి క్షీరాభిషేకం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

మర్రిగూడలో తెలంగాణ తల్లి ఫ్లెక్సీకి క్షీరాభిషేకం చేస్తూ నినాదాలు చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

మాజీ సీఎం కేసీఆర్‌ను కలిసిన శాలిగౌరారం మండల నాయకులు

శాలిగౌరారం డిసెంబర్ 10 : బీఆర్ ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్‌ను ఎర్రవెల్లిలోని ఆయన నివాసంలో బీఆ ర్ఎస్ మండల మాజీ అధ్యక్షుడు కట్టా వెంకట్‌రెడ్డి, రైతు బంధు సమితి మండల మాజీ కోఆర్డినేటర్, గురజాల గ్రామ మాజీ సర్పంచ్ గుండా శ్రీని వాస్, యల్కకంటి యాదయ్య, వెంకన్న మంగళవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు కేసీఆర్‌కు పుష్ప గుచ్ఛం అందించి మండల రాజకీయాల గురించి విన్నవించారు.

రాష్ట్రస్థాయిలో రజత పతకం సాధించిన లావణ్యకు సన్మానం

లావణ్యను సన్మానిస్తున్న జనయేత్రిఫౌండేషన్ జిల్లా ప్రధానకార్యదర్శి తాజ్‌బాబా,అధ్యక్షులు డాక్టర్ మునీర్

మిర్యాలగూడ టౌన్,డిసెంబర్10 : తల్లి దండ్రులు ఆడపిల్లలను మగవారితో సమా నంగా ప్రోత్సహిస్తే అన్నిరంగాల్లో రాణిస్తారని జనయేత్రి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు, జిల్లా ప్రధానకార్యదర్శి డాక్టర్ మునీర్, తాజ్ బాబా అన్నారు. పట్టణంలోని జనయేత్రి ఫౌండేషన్ కార్యాలయంలో ఇటీవల హనుమ కొండలో జరిగిన 17వ రాష్ట్రస్థాయి బాక్సింగ్ పోటీల్లో పట్టణానికి చెందిన లావణ్య రజత పతకం సాధించిన సందర్భంగా మంగళ వారం ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్ర మంలో వారు పాల్గొఫౌండేషన్ సభ్యులు సోఫియా, గోపి, యాదగిరి, షాహిర్, కొలిమి రామకృష్ణ, నాగయ్య, రాఘవ,సీతారాం, అమీర్‌అలీ, రఫీ పాల్గొన్నారు.

పేషెంట్‌లతో మర్యాద పూర్వకంగా వ్యవహరించాలి

- డీఎంహెచ్‌ఓ శ్రీనివాస్

తిరుగండ్లపల్లి సబ్ సెంటర్‌లో మాట్లాడుతున్న డీఎంహెచ్‌ఓ శ్రీనివాస్

మర్రిగూడ, డిసెంబర్ 10 : వైద్య సేవల కోసం వచ్చే పేషెంట్‌ల పట్ల వైద్యులు, సిబ్బంది మర్యాదపూర్వకంగా వ్యవహరించి మెరుగైన వైద్య సేవలు అందించాలని డీఎం హెచ్‌ఓ పుట్ట శ్రీనివాస్ సూచించారు. మండ లంలోని తిరుగండ్లపల్లిలోని హెల్త్ సబ్ సెంటర్, అంగన్వాడీ కేంద్రాలను మంగళ వారం ఆయన తనిఖీ చేశారు. వైద్య సిబ్బం దితో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. వి ధుల పట్ల నిర్లక్ష్యంగా వహిస్తే చర్యలు తప్ప వని హెచ్చరించారు. సమావేశంలో దేవర కొండ డిప్యూటీ డీఎంహెచ్‌ఓ కేస రవి, పీహె చ్‌సీ ఇన్‌చార్జి షాలిని తదితరులు పాల్గొన్నారు.

సౌత్‌జోన్ వాలీబాల్ పోటీలకు నీలగిరి విద్యార్థులు

సౌత్‌జోన్ క్రీడలకు ఎంపికైన నీలగిరి విద్యార్థులకు టీషర్ట్ అందజేస్తున్న ప్రిన్సిపాల్ నాగేందర్‌రెడ్డి

రామగిరి, డిసెంబర్ 10: తమిళ నాడులోని పెరియార్ యూనివర్సి టీలో జరిగే సౌత్‌జోన్ జాతీయ స్థాయి వాలీబాల్ పోటీలకు ఎంజీయూ జట్టుకు నల్లగొండ లోని నీలగిరి డిగ్రీ అండ్ పీజీ కళా శాల విద్యార్థులు ఎంపికయ్యారు. ఎంపికైన వారిలో ఎ.సారిక, బి.సరిత, జెసుజాత, కె.నందిని, పి.స్వప్న, పి.యామిని ఉన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ మారం నాగేందర్‌రెడ్డి తన చాంబర్‌లో మంగళవారం ఎంపికైన విద్యార్థులకు టీ షర్ట్‌లు అందజేశారు.

గుండెపోటుతో కొండమల్లేపల్లి మాజీ సర్పంచ్ మృతి

కొండమల్లేపల్లి, డిసెంబర్ 10 : గుండెపో టుతో కొండమల్లేపల్లి మాజీ సర్పంచ్ అందు గుల ముత్యాలు(45) మృతి చెందారు. ఆయన 2014 నుంచి 2019 వరకు సర్పం చుగా పనిచేశారు.

ఆయన మృతదేహానికి ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ పూలమాల వేసి నివాళుల ర్పించారు.

నేడు మండల స్థాయి గణిత ప్రతిభ పరీక్ష పోటీలు

రామగిరి, డిసెంబర్ 10 : జాతీయ గణిత దినో త్సవం పురస్కరించుకొని ఈ నెల 11న జిల్లా వ్యాప్తంగా అన్ని పాఠశాలల విద్యార్థులకు జిల్లా విద్యాశాఖ, తెలంగాణ గణిత ఫోరం ఆధ్వర్యంలో మండల స్థాయి ప్రతిభ పోటీలు నిర్వహిస్తున్నట్లు గణిత ఫోరం జిల్లా అధ్యక్షకార్యదర్శులు అద్దంకి సునీల్‌కుమార్, కొరివి కృష్ణ ఒక ప్రకటనలో తెలి పారు. మండల స్థాయిలో ప్రతి చూపిన విద్యార్థు లను ముగ్గురిని జిల్లా స్థాయికి పంపించాలని తెలి పారు. జిల్లా స్థాయిలో ప్రతిభ చూపిన వారికి ఈ నెల 22న జరిగే జాతీయ గణిత దినోత్సవ వేడు కల్లో బహుమతులు అందజేస్తామని పేర్కొన్నారు.

రాములమ్మ కుటుంబానికి ఆర్థిక సాయం

శాలిగౌరారం, డిసెంబర్ 10 : మండలంలోని వల్లాల గ్రామానికి చెందిన బొంత రాములమ్మ ఇటీ వల మృతి చెందింది. రాములమ్మ నిరుపేద కావ డంతో ఆమె కుటుంబానికి బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు గుండ్లపెల్లి రవీందర్ అండగా నిలిచి 50కేజీల బియ్యం అందజేశారు. బొడ్డు పరమేశ్, మాదగోని నాగయ్య, రాగి దావీదు, కొల్లు సత్తిరెడ్డి, మాదగోని వెంకన్న, భిక్షం, నరహరి ఉన్నారు.

భూ తగాదాలతో ఇరు కుటుంబాల మధ్య ఘర్షణ

- పలువురికి గాయాలు

తిప్పర్తి, డిసెంబర్10 : గొడ్డళ్లతో ఒకరిపై ఒకరు దాడి చేసుకున్న సంఘటన మండలంలోని మామి డాల గ్రామంలో చోటు చేసుకుంది. పోలీసులు తెలి పిన వివరాల ప్రకారం మండలంలోని మామిడాల గ్రామానికి చెందిన గజ్జి శంకర్ కుటుంబ సభ్యులు అతని బాబాయి గజ్జి లింగయ్య కుటుంబ సభ్యు లకు చాలా కాలం నుంచి భూ తగాదాలు నడుస్తు న్నాయి. ఇదే క్రమంలో మంగళవారం పొలం వద్ద గజ్జి శంకర్ వారి కుటుంబ సభ్యులు రామలింగం, సైదులు, లక్ష్మీకాంత, విజయలక్ష్మి, సత్తమ్మ వరాలు తీస్తున్న క్రమంలో పాత గొడవలను మనసులో పెట్టుకుని గజ్జి లింగయ్య, గణేశ్, శంకర్, సందీప్, పద్మ కర్రలు, గొడ్డళ్లు, కారంతో దాడి చేశారు. దీంతో గజ్జి శంకర్ కుటుంబ సభ్యులకు తీవ్ర గాయాలు అయ్యాయి. గజ్జి శంకర్ తల్లి సత్తమ్మకు తలకు బలమైన గాయమై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నది. గజ్జి శంకర్ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సాయి ప్రశాంత్ తెలిపారు.

15న మహాలక్ష్మమ్మ జాతర

చందంపేట, డిసెంబర్ 10 : చందంపేట మండ లంలోని కంబాలపల్లి గ్రామంలో ఈ నెల 15న మహాలక్ష్మమ్మ జాతర నిర్వహించనున్నట్లు జాతర కమిటీ సభ్యులు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతి ఏడాది జరుపుకునే జాతర ఉత్స వాలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసి నట్లు పేర్కొన్నారు. జాతరకు పోలీసు బందోబస్తు నిర్వహించనున్నట్లు ఎస్ఐ సతీశ్ తెలిపారు.

మానవ నిర్మిత గొప్పరాతి కట్టడం నాగార్జునసాగర్

పైలాన్‌కాలనీలో శంకుస్థాపన పిల్లర్ వద్ద మాట్లాడు తున్న ఎస్ఈ శ్రీధర్‌రావు

నందికొండ, డిసెంబర్ 10 : ఆధునిక దేవాలయంగా పేరొందిన నాగార్జునసాగర్ డ్యామ్ మానవ నిర్మిత గొప్ప రాతి కట్టడం అని ఎన్నెస్పీ ఎస్ఈ శ్రీధర్‌రావు అన్నారు. నాగార్జునసాగర్ ప్రాజెక్ట్‌కు పునాది వేసి నేటికి 69వ సంవత్సరాలు పూర్తి చేసుకొని 70వ వసంతం లోకి చేరడంతో పైలాన్‌కాల నీలోని డ్యామ్ శంకుస్థాపన పిల్లర్ వద్ద మంగళవారం పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1955లో నాగార్జునసాగర్ డ్యామ్‌కు పనులు ప్రారంభమై 12 సంవత్సరాల పాటు నిరంతరంగా కొనసాగాయని, సుమారు 40 వేల మంది కార్మికులు పని చేశారని తెలిపారు. ఈఈ మల్లికార్జున మాట్లాడుతూ 69 సంవత్సరాలు పూర్తి చేసుకున్నా వరదలను తట్టుకుంటూ డ్యామ్ పటిష్టంగా ఉందని, డ్యామ్ నిర్వ హణను సమర్థవంతంగా చేపడుతున్న ఇంజినీర్లు, సిబ్బందికి అభినందనలు తెలిపారు. అ